

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

బీఆర్ఎస్ అభ్యర్థి కవితను భారీ మెజార్టీతో గెలిపించాలి

డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

కురవి, మే 2 : ఎన్నికలు రాగానే ఆ పార్టీ వాళ్లు, ఈ పార్టీ వాళ్లు ఓట్ల కోసం మాయ మాటలు చెప్పి మనసు కరాబు చేస్తారని.. నిత్యం అందుబాటులో ఉండి సేవచేసే బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. గురువారం మండలంలోని ఎలుక చెట్టు తండా, చీమ్లా తండా, చంధ్యా తండా, తట్టుపల్లి, కాకులబోడు తండా, కొత్తూరు(సీ), అయ్యగారిపల్లి, లింగ్యా తండా(కె), తులిస్యా తండా, కురవి, జగ్యా తండా, మొగిలిచెర్ల గ్రామాల్లో ఆయన పర్యటించి ప్రచారం చేశారు. ప్రతి గ్రామంలో రెడ్యానాయక్‌కు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అమలుకాని హామీలతో మాయ మాటలు చెప్పి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు.

తెలంగాణ సాధించిన కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన ఐదు నెలల్లోనే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరోసారి ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, లేకుంటే ఆరు హామీలు కాదు కదా.. తెలంగాణ ఆగమాగం అవుతుందన్నారు. కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణకు తీరని అన్యాయం చేశాయని ఆరోపించారు. పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణ ప్రజలకు ఏమి చేసిందో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను పాలించిన కాంగ్రెస్ పార్టీ ఏ వర్గానికి న్యాయం చేసిందని ప్రశ్నించారు. అమలు కానీ హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నేడు హామీలు నెరవేర్చకపోగా గతంలో బీఆర్ఎస్ అధినేత అందించిన సంక్షేమాన్ని ప్రజలకు అందకుండా చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జాలు పట్టిన పంట భూములు నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో బీళ్లుగా మారాయని పేర్కొన్నారు. కల్యాణ లక్ష్మి, రైతుబీమా, రైతుబంధు వంటి పథకాలు నిలిచిపోయే ప్రమాదం ఉన్నదని, తెలంగాణ ఉనికిని కాపాడాలంటే అది బీఆర్ఎస్ వల్ల సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ మన ఇంటి పార్టీ బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బజ్జూరి పిచ్చిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తోట లాలయ్య, యూత్ రాష్ట్ర నాయకుడు గుగులోత్ రవినాయక్, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం తట్టుపల్లి గ్రామానికి చెందిన ఎలుక అంతిరెడ్డి, మందుల ఎల్లయ్య కుటుంబాలను రెడ్యానాయక్ పరామర్శించారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ తిరుపతిరావు

గార్ల, మే 2: పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శంగా జరిగేవిధంగా ప్రజలు సహకరించాలని డీఎస్పీ తిరుపతిరావు అన్నారు. గురువారం మండలంలోని మద్దివంచ గ్రామంలో ఎన్నికల నింబంధనలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో ప్రజల మధ్య ఘర్షణ వాతావరణం లేకుండా, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అర్హులందరూ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గార్ల, బయ్యారం సీఐ రవి కుమార్, ఎస్సై జీనత్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డీపీఆర్వోగా ప్రేమలత బాధ్యతల స్వీకరణ

మహబూబాబాద్ రూరల్, మే 2: జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారిగా బీ ప్రేమలత గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన రాజేంద్రప్రసాద్ అనారోగ్యం కారణంగా సెలవులో ఉన్నారని, ఆయన స్థానంలో ఇన్‌చార్జిగా ప్రేమలత బాధ్యతలు చేపట్టారు. అనంతరం కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్‌ను ఆమె మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.

కలెక్టర్‌కు పూల మొక్క అందిస్తున్న డీపీఆర్వో ప్రేమలత

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

బిజినెస్ ఆఫర్

★రూ. 1 లక్ష నుండి 3 లక్షలు వరకు పెట్టుబడి పెట్టువారు సంప్రదించండి. మాది వెజ్, నాన్ వెజ్ పచ్చళ్లు వ్యాపారం. వరంగల్, హన్మకొండ, ఖాజీపేట, స్టేషన్ ఘన్‌పూర్‌లో షాప్స్ ఏర్పాటు కొరకు ఇన్వెస్టర్లు లేదా పార్ట్‌నర్స్ సంప్ర: నెలకు 15 నుండి 45 వేలు వరకు ఉంటుంది. సెల్: 8143909459.
NTW-000

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899
NT-311845

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

రాష్ట్ర ప్రజలు మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని కోరుతున్నారు

- మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ అభినేతకు బ్రహ్మరథం పట్టారు..
- ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత
- పార్టీ కార్యకర్తలు విజయానికి సైనికుల్లా పని చేయాలి
- మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్
- కేసీఆర్‌పై కాంగ్రెస్ పార్టీ విష ప్రచారం చేస్తోంది..
- ఎమ్మెల్సీ రవీందర్‌రావు

కాంగ్రెస్, బీజేపీవి కక్షపూరిత రాజకీయాలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి కవిత, ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్, రవీందర్ రావు

మహబూబాబాద్ రూరల్, మే 2: రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నాయని బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత అన్నారు. గురువారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కేవలం ఎన్నికల్లో ప్రజల ఓట్లు దండుకోవడానికి కాంగ్రెస్, బీజేపీ ఇష్టం వచ్చిన హామీలు ఇస్తున్నాయన్నారు. బుధవారం మహబూబాబాద్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్డు షోకు, కార్నర్ మీటింగ్‌కు జనం అధిక సంఖ్యలో హాజరై బ్రహ్మరథం పట్టారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి గెలిచిన తర్వాత వారిని పట్టించు కోవడం లేదన్నారు. రాష్ట్రంలోని యువత, మహిళలు, రైతులు మనస్ఫూర్తిగా మళ్లీ కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడం, హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలమైందన్నారు. ఆయా పార్టీలు కేసీఆర్‌పై పగ పట్టాయని, పార్లమెంట్ ఎన్నికల్లో 'మీ ఆడ బిడ్డగా' తనను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం మాజీ మంత్రి సత్యవతి మాట్లాడుతూ.. ఎన్నికల్లో కేసీఆర్ ప్రచారానికి మంచి ఆదరణ వచ్చిందని, ఎక్కడ చూసినా ప్రజలు స్వచ్ఛందంగా తండోప తండాలుగా కదిలి వస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్, బీజేపీలు కావాలనే కుమ్మక్కై ఈసీకి ఫిర్యాదు చేశాయన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసపూరిత వాగ్దానాలను ప్రజలు గమనిస్తున్నారని, వారికి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. కేసీఆర్ ప్రచారంపై ఈసీ 48 గంటలు నిషేదం విధించినా ఏమీ కాదని, ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త స్వచ్ఛందంగా జనంలోకి వచ్చి ప్రచారం చేసి పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్‌పై విషప్రచారం చేస్తున్నారని, అబద్ధాలు, అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు పేర్కొన్నారు. మానుకోటలో జరిగిన కేసీఆర్ రోడ్డు షోకు అశేష జనం పాల్గొన్నారని, ఈ మీటింగ్‌తోనే బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు నిదర్శనమని తెలిపారు. తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి మాట్లాడే భాషను గమనిస్తున్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పతనం తప్పదన్నారు. ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం సైనికుల్లా పనిచేయాలన్నారు. సమావేవంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, పీ శ్రీనివాస్‌రెడ్డి, కుడితి మహేందర్‌రెడ్డి, మార్నేని వెంకన్న, తేళ్ల శ్రీను, కన్న, లింగన్న, నాయకులు పాల్గొన్నారు.

మానవత్వం చాటిన కవిత

గూడూరు: ప్రమాదవశాత్తు కింద పడిపోయిన వ్యక్తిని కాపాడి దవాఖానకు పంపి ఎంపీ అభ్యర్థి కవిత మానవత్వాన్ని చాటుకున్నారు. గూడూరు మండలంలోని భూపతిపేట శివారులో ఓ ఏఆర్ కానిస్టేబుల్ విధులకు బైక్‌పై మహబూబాబాద్‌కు వెళ్తుండగా కుక్క అడ్డు రావడంతో కింద పడిపోయాడు. ప్రచారంలో భాగంగా ఖానాపురం వెళ్తున్న కవిత జరిగిన ప్రమాదాన్ని గ్రహించి వెంటనే కారు ఆపి కానిస్టేబుల్ వద్దకు వెళ్లి తన సహాయక సిబ్బందితో కూర్చోబెట్టి తాగునీరు, ఓఆర్ఎస్ అందించారు. అనంతరం దవాఖానకు తరలించారు. అక్కడే ఉన్న ఉపాధి కూలీలు కవితను అభినందించారు.

ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వర్తించాలి

డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేశ్‌వ్యాస్

మహబూబాబాద్ రూరల్, మే 2: లోక్‌సభ ఎన్నికల విధులను ప్రతి ఒక్కరూ పారదర్శంగా నిర్వహించాలని డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేశ్‌వ్యాస్ అన్నారు. గురువారం ఢిల్లీ నుంచి లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరినీ పక్షపాత ధోరణితో చూడొద్దని, ఎన్నికల కమిషనర్ ఆదేశాలను తప్పకుండా పాటించాలన్నారు. విధులను సక్రమంగా నిర్వహిస్తూ, ఎక్కడా ఏ పొరబాటు రాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అదనపు బ్యాలెట్ యూనిట్లు, ఎఫ్ఎల్‌సీ ర్యాండమైజేషన్ పూర్తి చేయాలని, వందశాతం ఓటర్ స్లిప్‌లు పంపిణీ చేయాలని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన వసతులు కల్పించాలన్నారు. డబ్బు, మద్యం పంపిణీ జరుకుండా చర్యలు తీసుకోవాలని, సీ విజిల్ యాప్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్‌సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్‌సింగ్, అధికారులు

అభ్యర్థుల ఖర్చుల రిజిస్టర్ల పరిశీలన

లోక్‌సభ సాధారణ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల రిజిస్టర్లను గురువారం జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. అభ్యర్థుల వ్యవ వివరాలను మొదటి విడుత ఈ నెల 3న, రెండో విడుత 7న, మూడో విడుత 11న పరిశీలించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు లేదా వారి తరపున ఎవరైనా ఏజెంట్లు వివరాలు చూపించాలన్నారు. పరిశీలనకు హాజరు కాకపోతే ఎన్నికల మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామచంద్రూనాయక్

బీజేపీకి ఓటు వేస్తే దేశంలో ప్రజాస్వామ్యం ఉండదు

డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రూనాయక్

చిన్నగూడూరు, మే 2: ఎన్నికల్లో మళ్లీ బీజేపీకి ఓటు వేస్తే దేశంలో ప్రజాస్వామ్యం ఉండదని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రూనాయక్ అన్నారు. గురువారం మండలంలోని తుమ్మల చెరువుతండా, విస్సంపల్లి, ఉగ్గంపల్లి, చిన్నగూడూరు, జయ్యారం తోపాటు పలు గ్రామాల్లో ఆయన పర్యటించి మాట్లాడారు. రాహుల్‌గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్‌పార్టీ అధికారంలోరి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కమలాకర్, పార్టీ మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ వీరన్న, రఘువీరారెడ్డి, నర్సయ్య, శంకరయ్య, రమేశ్, బిక్కునాయక్ ఉన్నారు.

ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనకు విరాళం

కేసముద్రం, మే 2: మండల పరిధి కాట్రపల్లి గ్రామంలోని ఆలయంలో కంఠమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన, కల్యాణ మహోత్సవానికి కేసముద్రానికి చెందిన చిలువేరు సమ్మయ్యగౌడ్ గురువారం రూ.2,0116 విరాళం అందించారు. అనంతరం ఆయన ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో పుట్ట ప్రభాకర్, నల్లగొప్పుల సాయిలు, బుర్ర యాకయ్య, వెంకన్న, రాజేశ్, సుధాకర్, గడ్డం శ్రీనివాస్, నాగరాజు, సైదులు తదితరులు ఉన్నారు.

విరాళం అందిస్తున్న సమ్మయ్యగౌడ్

వాహనదారులు నిబంధనలు పాటించాలి

ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్సై జగదీశ్

పెద్దవంగర,(తొర్రూరు), మే 2: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై జగదీశ్ హెచ్చరించారు. గురువారం తొర్రూరు పట్టణంలోని రహదారిపై ట్రాఫిక్ నిబంధనలు పాటించని 20 ఆటోలను సీజ్ చేసి పలువురుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రోడ్డుపై ఇష్టానుసారంగా పార్కింగ్ చేస్తున్న ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించి, నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పారా మెడికల్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

పోచమ్మమైదాన్, మే 2: ఎంజీఎం ఒకేషనల్ నర్సింగ్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పారా మెడికల్ కోర్సుల్లో ఉచిత ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఈర మహేందర్ తెలిపారు. టెన్త్, ఇంటర్ పాస్/ ఫెయిల్ అయిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఇందులో డీఎంఎల్‌టీ, డీఎంపీహెచ్ఏ(ఎం), డీవోఏ, డీఎంఎస్ ఓటీ, డీఆర్‌జీఏ, ఎంఎల్‌టీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ (ఎఫ్), సీపీఎం, ఈటీ కోర్సులు ఉన్నాయని పేర్కొన్నారు.

6 నుంచి డిగ్రీ పరీక్షలు

హనుమకొండ చౌరస్తా, మే 2 : కేయూ పరిధిలోని బీఏ, బీఏ(ఎల్), బీబీఏ, బీ కాం, బీఎస్సీ 2, 4, 6వ సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 6వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు పరీక్షల నియంత్రణాధికారి నర్సింహాచారి తెలిపారు. 7వ తేదీ నుంచి నాలుగో సెమిస్టర్ పరీక్షలు, ఆరో సెమిస్టర్ 6వ తేదీ నుంచి బీసీఏ 2వ సెమిస్టర్, 4వ సెమిస్టర్ పరీక్షలు, 15వ తేదీ నుంచి 6వ సెమిస్టర్ పరీక్షలు జరుగుతాయని, బీ-వొకేషనల్-2వ సెమిస్టర్ పరీక్షలు 8న, నాలుగో, ఆరోసెమిస్టర్, బీహెచ్ఎంసీటీ-2వ సెమిస్టర్ పరీక్షలు, పీడీసీ 1,2 ఇ యర్ పరీక్షలు 8న నిర్వహించనున్నట్లు తెలిపారు.

అదృశ్యమైన యువకుడి గుర్తింపు

హసన్‌పర్తి, మే 2: పోలీసులు అదృశ్యమైన యువకుడిని గుర్తించి అతడి కుటుంబ సభ్యులకు అప్పగించారు. గత నెల 29న మండలానికి చెందిన శ్యామ్‌రాం ప్రశాంత్‌కుమార్‌ను ఓ వివాదంలో పోలీసులు తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. మరుసటి రోజు రాత్రి అతడు సూసైడ్ నోట్ రాసి ఇంట్లో నుంచి అదృశ్యమయ్యాడు. యువకుడి భార్య మాధవి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేపట్టారు. ప్రశాంత్‌కుమార్‌ను పోలీసులు పట్టుకొని గురువారం కుటుంబ సభ్యలకు అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ సురేశ్, ఎస్సైలు అశోక్‌కుమార్, సురేశ్‌కు కటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

పోలీసుల విస్తృత తనిఖీలు

పోచమ్మమైదాన్, మే 2: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మట్టెవాడ పోలీసులు నగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం రాత్రి విస్తృతంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎంజీఎం సెంటర్, పోచమ్మమైదాన్, ములుగురోడ్డు, పోతనరోడ్డు, బట్టలబజార్‌లో వాహనాలను తనిఖీ చేసి వివరాలు తెలుసుకున్నారు. సీఐ తుమ్మ గోపి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రెండో రోజు ఈవీఎంల తనిఖీ

హనుమకొండ, మే 2 : వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో జిల్లాకు కేటాయించిన బ్యాలెట్ యూనిట్ల (ఈవీఎంలు)మొదటి దశ తనిఖీ ప్రక్రియ గురువారం రెండోరోజు కొనసాగింది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ బ్యాలెట్ యూనిట్ల తనిఖీ ప్రక్రియకు సంబంధించిన వివరాలను అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు. 245 బ్యాలెట్ యూనిట్లను 4న గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పిటిషనర్ల సమక్షంలో మొదటి దశ తనిఖీ ప్రక్రియ పూర్తి చేసి నియోజకవర్గాలకు కేటాయించనున్నట్లు అధికారులు తెలిపారు.

అసంఘటిత కార్మికులకు సమగ్ర వేతన చట్టం చేయాలి

పెద్దవంగర(తొర్రూరు), మే 2: దేశవ్యాప్తంగా ఉన్న 42 కోట్ల మంది అసంఘటిత కార్మికుల కోసం సమగ్ర వేతనం, ఉపాధి భద్రత చట్టం చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య(ఐఎఫ్‌టీయూ) జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఐరన్ అండ్ సిమెంట్ ఎగుమతి హమాలీ కార్మికుడు దామెర వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులు ఉత్పత్తి, సేవలు ఇతర రంగాల్లో ఎలాంటి హక్కులు లేకుండా కట్టు బానిసలులా పనిచేస్తూ దేశ ప్రజానీకానికి సేవలందిస్తున్నారన్నారు. వారి కష్టానికి ప్రతిఫలం, గుర్తింపు లేకపోవడం సరికాదన్నారు. వారికి ఆర్థికంగా లబ్ధి చేకూర్చే ఉపాధి భద్రత చట్టం తేవడం అత్యవసరమన్నారు. పీఫ్, ఈఎస్ఐ దవాఖాన వైద్యం అందించాలని, లేకుటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కొత్తపలి రవి, అధ్యక్షుడిగా మంగళపల్లి సాయిలు, ఉపాధ్యక్షుడిగా వై యాకయ్య, కార్యవర్గ సభ్యులుగా లక్ష్మయ్య, వెంకన్న, ప్రభాకర్, భిక్షం, సాయిలు, రాములు, రమేశ్, మల్లయ్యను ఎన్నుకున్నారు.

మహబూబాబాద్ రూరల్: లిఖితను సన్మానిస్తున్న సొసైటీ సభ్యులు

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

మహబూబాబాద్ రూరల్, మే 2: విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు రామసహాయం శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువా రం మండలంలోని ఈ దులపూసపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి లావుడ్యా నిఖిత పదో తరగతిలో 10 జీపీఏ సాధించినందుకు సొసైటీ ఆధ్వర్యంలో ఘ నంగా సన్మానించారు. పాఠశాల దశలోనే మంచి లక్ష్యం ఎంచుకొని ప్రత్యేక కృషి చేయాలని కోరారు. కళ్లెం వీరా రెడ్డి, గోవర్ధన్, ఉప్పలయ్య, సైదులు, వీరన్న పాల్గొన్నారు.

పెద్దవంగరలో విద్యార్థినికి సన్మానం

పెద్దవంగర: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో గంట్లకుంట గ్రామానికి చెందిన సాయిని రేనేశ్వరి 10జీపీఏ సాధించగా గురువారం పెరిక సంఘ నాయకులు విద్యార్థిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. వ్యవసాయ కుటుంబానికి చెందిన విద్యార్థిని కొడకండ్ల ప్రభుత్వ పాఠశాలలో చదివి మంచి ప్రతిభ చూడంతో తల్లిదండ్రులను అభినందించారు. పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సం ఘం నాయకులు వెం కట సూర్యనారాయణ, సోమన్న, సతీశ్, జంపన్న, శ్రీధర్, జానయ్య, శ్రీను, శ్రీరాములు, వీరన్న, సంతోష్ పాల్గొన్నారు.

పెద్దవంగర : రేనేశ్వరిని సన్మానిస్తున్న సంఘం నాయకులు

ద్విచక్ర వాహనాల చోరీ నిందితుడి రిమాండ్

ఖిలావరంగల్, మే 2: బైక్ చోరీ నిందితుడిని గురువారం మిల్స్‌కాలనీ పోలీసులు రిమాండ్‌కు తరలించారు. సీఐ మల్లయ్య కథనం ప్రకారం.. సిద్ధిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారానికి చెందిన చెప్యాల నరసింహ అలియాస్ రాజు(26) నర్సంపేట కాకతీయనగర్‌లో నివాసముంటూ మేస్త్రీ పని చేస్తున్నాడు. జల్సాలకు అలవాటు పడిన అతడికి డబ్బులు సరిపోకపోవడంతో బైక్‌లను దొంగిస్తున్నాడు. గత నెల 17న లేబర్‌కాలనీలో గ్లామర్ బైక్‌ను దొంగిలించాడు. అలాగే ఇల్లందులోని రాజరాజేశ్వరి ఆలయంలో హుండీ తాళం పగులగొట్టాడు. అందులో కానుకలు లేకపోవడంతో అదే గ్రామంలో హీరో స్పెండర్ ప్రో బైక్‌ను అపహరించాడు. పోలీసుల తనిఖీల్లో అతడిని పట్టుకొని, రెండు బైక్‌లను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వెల్లడించారు.

పెరిగిన పసుపు ధర

క్వింటాల్‌కు రూ.15,165

కేసముద్రం, మే 2: కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో క్వింటాల్ పసుపు ధర గరిష్టంగా రూ.15,165 పలికింది. గురువారం మార్కెట్‌కు 69 బస్తాల పసుపు విక్రయానికి రాగా, కాడి రకం గరిష్టంగా క్వింటాల్‌కు రూ.15,165, కనిష్టంగా 14,529, గోళ రకం క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.14,801, కనిష్టంగా రూ.14,800 పలికింది. అయితే గతంలో కంటే సాగు దిగుబడి పూర్తిగా తగ్గిపోవడంతో పసుపు ధర పెరుగుతున్నదని వ్యాపారులు తెలిపారు.

ఆర్థిక సాయం అందిస్తున్న రామారావు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కురవి, మే 2: మండలంలోని హరిదాస్ తండాకు చెందిన ధరావత్ మంగమ్మ గురువారం మృతి చెందగా, డోర్నకల్ విజయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాలోత్ రామారావు మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. తండా వాసులు ఆయనను అభినందించారు.

కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ అధికార ప్రతినిధిగా సోమేశ్వర్‌రావు

పెద్దవంగర(తొర్రూరు), మే 2: కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ అధికార ప్రతినిధిగా సీనియర్ నాయకుడు ముత్తినేని సోమేశ్వరరావు నియామకమయ్యాడు. గురువారం ఏఐసీసీ అధికార ప్రతినిధి, టీపీసీసీ మీడియా వ్యవహారాల ఇన్‌చార్జి సుజాతపాల్ నియామక పత్రాన్ని అందించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ముత్తినేని మాట్లాడుతూ.. పార్టీ అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వర్తిస్తానని, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

వివాహిత అదృశ్యం

నెల్లికుదురు, మే 2: వివాహిత అదృశ్యమైన ఘటన ఇనుగుర్తి మండలంలోని పెద్దతండాలో జరిగింది. ఎస్సై కే క్రాంతికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దతండాక